# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము,

# విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.25.11.2024.

**ఇంటర్ నేషనల్ డే ఫర్ ది ఎలిమినేషన్ అఫ్ వయోలెన్స్ అగైనేస్ట్ వుమెన్**

**కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న**

**పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.**

ఈ రోజు ది.25.11.2024 తేదిన Women Empowerment Cell మరియు తరుణీ తరంగాలు వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్దార్థ మహిళా కళాశాల నందు "The Elimination of Violence against Women" అనే అంశం మీద కళాశాల విద్యార్ధినులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ...... మహిళలను లైంగికంగా వేధించే వారిని కఠినంగా శిక్షించడం, మహిళలను ప్రేమ పేరుతో మోసం చేసిన వారిని, సోషల్ మీడియా వేదికగా మహిళలను వేధించే వారిని, వయస్సుతో సంబంధం లేకుండా అఘాయిత్యాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించి ఈ శిక్షలను చూసి మరొకరు అటువంటి అఘాయిత్యాలకు పాల్పడాలంటే బయపడే విధంగా చేయాలనే ఉద్దేశంతో ఒక ప్రత్యేక యాక్ట్ ద్వారా కేసులు నమోదు చేసి వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకుని నిందితులకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు.

**అదే విధంగా టెక్నాలజీని ఆధారంగా చేసుకుని డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం ద్వారా ప్రతి కళాశాల మరియు స్కూల్స్ వద్ద ఉదయం మరియు సాయంత్ర సమయాలలో లైవ్ డ్రోన్ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షిస్తూ ఆయా ప్రదేశాలలో ఈవ్ టీజింగ్ జరుగకుండా చర్యలు చేపట్టడం జరుగుతుంది.** కొంతమంది ఆకతాయిలు విద్యార్ధినిలతో ప్రేమగా మాట్లాడుతూ వారిపై ఆశలు కల్పించేలా చేస్తుంటారని అటువంటి వాటి జోలికి పోకుండా చదువుపై ద్రుష్టి సారించి ముందుకు పోవాలని తెలియజేసారు. ఎవరైనా మీకు ఇబ్బందులు కలిగిస్తే వెంటనే 112, గాని డైయల్ 100 కు గాని ఫోన్ చేస్తే నిముషాల వ్యవధిలో మా పోలీస్ వారు మీ వద్దకు చేరుకోవడం జరుగుతుందని తెలియజేసారు. **అదేవిధంగా ఉదయం మరియు సాయంత్ర సమయాలలోప్రతి రోజూ కళాశాల మరియు స్కూల్స్ వద్ద ఈవ్ టీజింగ్ మరియు మహిళలపై అఘాయిత్యాలు జరుగకుండా నియత్రించడానికి ఈ పహారా బీట్లను ఏర్పాటు చేసినట్లు తెలియజేసారు**. సోషల్ మీడియాలో అసభ్య కర పోస్ట్ లను పెడుతున్న వారిపై కూడా నిఘా ఏర్పాటు చేసి వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ గారితోపాటు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.కల్పనా గారు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.పద్మజ గారు, డా.ఆర్.మాధవి గారు, తరుణి తరంగాలు వైస్ ప్రెసిడెంట్ విధ్యాకన్నా గారు, విమెన్ సెల్ కన్వీనర్ ఎస్. సుధారాణి గారు, తరుణీ తరంగాలు మరియు విమెన్ సెల్ కమిటి సభ్యులు మరియు కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

★★★